ముంచిన ముసురు..!

- దెబ్బతిన్న వంతెనలు... రాకపోకలకు అంతరాయం
- వరద ప్రవాహంతో రైతుల పొలాల్లో ఇసుకమేటలు
- పలు చోట్ల ఇళ్లలోకి చేరిన వరద నీరు

గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలాల్లోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పంట చేలు చెరువులను తలపిస్తున్నాయి. పలు గ్రామాల్లో ఇళ్లల్లోకి వరద నీరు చేరగా.. అధికారులు అప్రమత్తమై బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. లోలెవల్ చప్టాలపై వరద ప్రవాహం పరవళ్లు తొక్కుడుతుదదంతో మారుమూల గ్రామాలకు రాకపోకలు నిలిపి వేసి వాగు దాటకుండా పోలీస్ పహారా నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


కరకగూడెంలో పర్యటిస్తున్న విప్ రేగా


పినపాక: ఉధృతంగా ప్రవహిస్తున్న ఐలాపురం వాగు


ములకలపల్లి: కుమ్మరిపాడు వద్ద పాములేరు వాగు లోలెవల్ చప్టాపై వరద ఉధృతి


బూర్గంపాడు: కిన్నెరసాని వరదను పరిశీలిస్తున్న అధికార యంత్రాంగం


పినపాక: పోతిరెడ్డిపల్లి బాధితులకు భోజనం అందిస్తున్న అధికారులు


కరకగూడెం: తాటిగూడెం పొలాల్లో చేరిన వరద నీరు


కరకగూడెం: పునరావాస కేంద్రంలో భోజనం చేస్తున్న బాధితులు


కరకగూడెం: కోతకు గురైన బ్రిడ్జిని చూపుతున్న గ్రామస్తులు


అశ్వాపురంరూరల్: వాగొడ్డుగూడెం వాగు వద్ద పహారా ఉన్న పోలీస్ సిబ్బంది


చంద్రుగొండ : చంద్రుగొండ - సీతాయిగూడెం మధ్య పొంగి ప్రవహిస్తున్న ఎదుళ్లవాగు


కరకగూడెం: పద్మాపురం ప్రధాన రహదారిపై నుంచి ప్రవహిస్తున్న వరద నీరు


కరకగూడెం: మోతెలో ఓ ఇంట్లో చేరిన బురద నీటిని తొలగించిన దృశ్యం


పినపాక: సింగిరెడ్డిపల్లి ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న వరద


కరకగూడెం: పొలాల్లో నిలిచిన వరదనీరు


ములకలపల్లి: కోతకు గురైన ఆర్అండ్‌బీ రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు


పినపాక: బయ్యారం పంచాయతీలోని రెడ్డిపాలెం బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తున్న పెద్దవాగు


పినపాక: బయ్యారం పెద్దవాగు ఉధృతికి ఇళ్లలోకి నీరు చేరడంతో పునరావాస కేంద్రాలకు వెళ్తున్న బాధితులు


బూర్గంపాడు వద్ద కిన్నెరసాని వరదకు నీటమునిగిన డంపింగ్ యార్డ్, వైకుంఠధామం


కరకగూడెం: వెంకటాపురంలో కూలిన రేకుల ఇల్లు


ములకలపల్లి: సీతారాంపురం వద్ద కోతకు గురైన ఆర్అండ్‌బీ రోడ్డు


బూర్గంపాడు: కుక్కునూరు రోడ్డులో వరదనీరు చేరటంతో నిలిచిపోయిన వాహనాలు

సహాయక చర్యలు.. పరిశీలనలు..

వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..


అధికారులకు సూచనలు చేస్తున్న కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్


గుంతను పరిశీలిస్తున్న జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి అనసూర్య

అన్నపురెడ్డిపల్లి: భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచించారు. మండలంలోని అబ్బుగూడెం-కట్టుగూడెం, సత్తుపల్లి-అన్నపురెడ్డిపల్లి రహదారులపై ప్రవహిస్తున్న వాగుల వరద ఉధృతిని ఆయన గురువారం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వరద ప్రవాహం తగ్గే వరకు రాకపోకలను నిలిపివేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అనసూర్య, తహసీల్దార్ భద్రకాళి, ఎంపీడీఓ అన్నపూర్ణతో కలిసి అన్నదైవం ప్రాజెక్ట్ కట్టకు ఏర్పడిన గుంతతో పాటు మండలంలోని పలు చెరువులు, రహదారులపై ప్రవహిస్తున్న వరదను పరిశీలించారు.

ముంపుకు గురైన కుటుంబాలకు సాయం..


ముంపు బాధితులతో మాట్లాడుతున్న నాయకులు

భద్రాచలంఅర్బన్: భద్రాచలంలో గోదావరి ముంపునకు గురైన కుటుంబాలకు పునరావాస కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడమే కాక ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలని సీపీఎం నాయకుడు మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం నన్నపనేని స్కూల్‌లోని పునరావాస కేంద్రాన్ని సీపీఎం నాయకులు సందర్శించి ఆయన మాట్లాడారు. వరద ముంపు పొంచి ఉందని తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం స్వామి, ఎం.బీ.నర్సారెడ్డి, పి.సంతోష్‌కుమార్, ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా, భద్రాచలంలో కరకట్టను పటిష్టపరిచి పట్టణాన్ని రక్షించాలని వెంకటేశ్వర్లు మరో ప్రకటనలో డిమాండ్ చేశారు.

వరద ప్రాంతాల్లో ప్రజాప్రతినిధుల పర్యటన..


వైద్యశిబిరాన్ని సందర్శిస్తున్న సర్పంచ్ భారతి

మణుగూరు రూరల్: వరద ప్రభావిత ప్రాంతాల్లో సమితిసింగారం సర్పంచ్ బచ్చల భారతి, ఎంపీటీసీ గాజుల రమ్య గురువారం పర్యటించారు. ఈసందర్భంగా వర్షాల ప్రభావం వల్ల పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులతో తొలగించారు. అనంతరం పంచాయతీలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక కోడిపుంజులవాగు బ్రిడ్జి కూలడంతో నిర్వహిస్తున్న మరమ్మత్తు పనులను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బర్మావత్ నర్సింహారావు, నాయకులు రామిడి రామిరెడ్డి, గాజుల నరేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, మిషన్ భగీరథ ఏఈ అరుందతి తదితరులు పాల్గొన్నారు.

నెమలిపేట బాధితులకు అన్నదానం..


అన్నదానం చేస్తున్న పంచాయతీ అధికారులు

దమ్మపేట: దమ్మపేట గ్రామ శివారులోని నెమలిపేట కాలనీలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలనీలో కొన్ని ఇళ్లు ముంపుకు గురయ్యాయి. ఈ నేపథ్యంలో వరద ముంపు బాధితులకు దమ్మపేట పంచాయతీ ఆధ్వర్యాన గురువారం భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ దారా యుగంధర్, ఎంపీడీఓ నాగేశ్వరరావు, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలకు తరలింపు..


వైద్యులతో మాట్లాడుతున్న ఎంపీపీ విజయకుమారి

మణుగూరు రూరల్: ఎడతెరిపిలేని వర్షాలకు ముంపుకు గురైన గ్రామాలను మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి గురువారం సందర్శించి బాధిత కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలించారు. బాధితుల కోసం కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో పీహెచ్‌సీ వైద్యాధికారి శివకుమార్ పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ పి.వెంకటేశ్వరరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఊపిరి పీల్చుకుంటున్న ఏజెన్సీ..

చర్ల: గోదావరి వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో ఏజెన్సీ ప్రజానీకం ఊపిరి పీల్చుకుంటుంది. మూడు రోజుల్లోనే గోదావరి వరద పెరుగుతుండగా.. గురువారం కాస్త తగ్గుముఖం పట్టింది. కాగా, దండుపేట నుంచి 48 కుటుంబాలు, కుదునూరులోని నాలుగు కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలించారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ బి.భరణిబాబు, సీఐ అశోక్ ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అయితే, వరద మరింత పెరుగుతుందనే సమాచారంతో మండలంలోని గాంధీనగరం, మేడివాయి కాలనీలకు చెందిన 129 కుటుంబాలను రైతు వేదికలోని పునరావాస కేంద్రానికి తరలించారు.

సహాయక చర్యల్లో పాల్గొనాలి..


ముంపు బాధితులకు ఆర్థికసాయం అందిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

బూర్గంపాడు: గోదావరి వరద సహాయక చర్యల్లో పార్టీ శ్రేణులు విస్తృతంగా పాల్గొనాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. బూర్గంపాడు, సారపాకలలోని ముంపు ప్రాంతాలలో ఆయన పర్యటించారు. వరద ముంపుకు బూర్గంపాడులోని సాధనాల ఈశ్వరమ్మ, పల్లాడి సీతమ్మ ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాలకు అత్యవసర ఆర్థిక సాయమందించారు. అనంతరం నీటమునిగిన పంటచేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలకు ముంపుకు గురైన ఇళ్లకు గృహలక్ష్మి పథకంలో ఇళ్లు మంజూరు చేయాలన్నారు. వరదలకు పంటలు నీటమునిగి నష్టపోయిన రైతులకు నష్టపరిహారమందించాలన్నారు.ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి ముప్పా వెంకటేశ్వరరావు, అలవాల సీతారామిరెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వరరెడ్డి తదితరులున్నారు.

వాగులను సందర్శించిన అధికారులు..

చంద్రుగొండ : మండలంలో పొంగిప్రవహిస్తున్న వాగులను అధికారులు పరిశీలించారు. డీఎస్పీ ఎస్‌కె.అబ్దుల్ రహమాన్, సీఐ శ్రీనివాస్, ఎస్‌ఐ గొల్లపల్లి విజయలక్ష్మి, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ జి.రేవతి వాగులను పరిశీలించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

మానవత్వం చాటుకున్న యువకులు..


సాయం కోసం వేచి చూస్తున్న శ్రీను కుటుంబం

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో ఎస్సీ కాలనీలో అర్ధరాత్రి సమయాన పిడమర్తి శ్రీను ఇంట్లో అకస్మాత్తుగా వరద ముంచెత్తింది. కుటుంబ సభ్యులు అందరూ ఇంట్లో ఓ మూలన బిక్కుబిక్కు మంటూ కూర్చొని సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇంటి పక్కన వారు శ్రీను కుటుంబస్థితిని మొండికుంటకు చెందిన యువకులకు సమాచారం అందిచగా.. మొండికుంట గ్రామానికి చెందిన జావీద్, దుర్గ, డాక్టర్ బాబు వెంటనే స్పందించి శ్రీను కుటుంబాన్ని మొండికుంట పునరావాస కేంద్రానికి తరలించి మానవత్వం చాటుకున్నారు.

వరదబాధితులకు అన్నదానం..


అన్నదానం చేస్తున్న క్లబ్ బాధ్యులు

మణుగూరు రూరల్: వరద బాధితులకు లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యాన గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గాజుల పూర్ణచందర్‌రావు, కార్యదర్శి మీరాహుస్సేన్, సభ్యులు బి.ప్రసాద్, బి.తార, భరత్, మమత, వసంత తదితరులు పాల్గొన్నారు.

తెగిన చెరువుకట్టను పరిశీలించిన అధికారులు


మణుగూరు రూరల్: తెగిన చెరువు కట్టను పరిశీలిస్తున్న అధికారులు

మణుగూరు రూరల్: కురుస్తున్న భారీ వర్షాలకు రామానుజవరం పంచాయతీలోని చెరువుకట్ట తెగింది. సమాచారం తెలుసుకున్న మణుగూరు తహసీల్దార్ నాగరాజు, ఇరిగేషన్ శాఖ ఏఈ, ఎస్సై బి.రాజేష్ కుమార్, సర్పంచ్ బాడిశ సతీష్‌లు గురువారం చెరువుకట్ట ప్రాంతాన్ని పరిశీలించాక చెరువు కట్టకు మరమ్మతులు నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి వరద బాధితుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర నాయకుడు అయోధ్య, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

రామయ్యను దర్శించుకున్న క్షేత్ర పాలకుడు


స్వామివారి సేవలో శ్రీరామ్ భరత్

భద్రాచలంటౌన్: భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామివారిని తెలుగు, కర్ణాటక రాష్ట్రాల క్షేత్ర పాలకుడు శ్రీరామ్ భరత్ గురువారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం భరత్‌ను అధికారులు సత్కరించి, స్వామివారి జ్ఞాపిక అందజేశారు.

నాసిరకం భోజనంపై ఆగ్రహం

అశ్వారావుపేటరూరల్: స్థానిక బీసీ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు నాసిరకం భోజనం పెడుతున్నారని ఎంపీటీసీలు వేముల భారతి, సత్యవరపు తిరుమల ఆరోపించారు. గురుకులాన్ని గురువారం సందర్శించిన వారు విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అయితే, భోజనంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు చెప్పగా, అధికారులు స్పందించాలని ఎంపీటీసీలు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు వేముల ప్రతాప్, మరియమ్మ, నాగలక్ష్మి, రమాదేవి పాల్గొన్నారు.

ఉద్యాన మొక్కల పెంపకంతో ఆదాయం



మొక్క నాటుతున్న ఇన్‌చార్జ్ అసోసియేట్ డీన్

అశ్వారావుపేటరూరల్: ప్రతి ఒక్కరూ మొక్కల్ని నాటి వాటి సంరక్షించుకోవాలని స్థానిక వ్యవసాయ కళాశాల ఇన్‌చార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఐవీ శ్రీనివాసరెడ్డి అన్నారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యాన 'మేరీ మిట్టి, మేరా దేశ్'కార్యక్రమంలో భాగంగా కళాశాల ఉద్యాన తోటలో గురువారం పలు రకాల మొక్కల్ని నాటిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యాన మొక్కలతో ఆరోగ్యంతో పాటు ఆదాయాన్ని పొంది ఆర్థికంగా బలపడే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు గోపాలకృష్ణమూర్తి, జంబమ్మ, నీలిమ, పావని, రెడ్డిప్రియా, రెహ్మాన్, జయమ్మ, శాంత్య నాయక్, కృష్ణతేజ, కడ సిద్దప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

మణిపూర్ అల్లర్లకు నిరసన..


నిరసన తెలుపుతున్న క్రైస్తవులు

దమ్మపేట: మణిపూర్‌లో క్రైస్తవులు, గిరిజన మహిళలపై జరిగిన దాడులను నిరసిస్తూ మండల కేంద్రంలో క్రీస్తు సంఘం ఆధ్వర్యాన గురువారం దమ్మపేట గ్రామం నుంచి మందలపల్లి వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు జారే ఆదినారాయణ మాట్లాడుతూ.. అల్లర్లు, హింసకాండకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పర్వతనేని ప్రసాద్, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి..

అశ్వారావుపేటరూరల్: మణిపూర్‌లో గిరిజన మహిళలపై లైంగిక దాడి, హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మొగళ్లపు చెన్నకేశవరావు డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మణిపూర్ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఎంపీటీసీ వేముల భారతి, సత్యవరపు తిరుమల, మాజీ ఎంపీటీసీ నండ్రు రమేష్, నాయకులు జల్లిపల్లి దేవరాజు, ప్రతాప్, జూపల్లి ప్రమోద్, చల్లా రమాదేవి,నాగలక్ష్మి,వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాపంథా సీనియర్ నాయకుడు మృతి


అశ్వారావుపేటరూరల్: మండలంలోని దిబ్బగూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా సీనియర్ నాయకుడు పాయం వీరస్వామి(80) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా నాయకుడు గోగినపల్లి ప్రభాకర్‌తో పాటు నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ కుంజా లక్ష్మి, కుంజా అర్జున్, పాయం పోతురాజు ఉన్నారు.

దురదపాడులో వైద్య శిబిరం


శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు రాందాస్ నాయక్

అశ్వారావుపేటరూరల్: మండలంలోని దురదపాడు గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వినాయకపురం పీహెచ్‌సీ వైద్యుడు రాందాస్‌నాయక్ ఆధ్వర్యాన మొత్తం 32 మందికి ఆరోగ్య పరీక్షలు చేయగా.. ఆరుగురు జ్వర పీడితులను గుర్తించి వారికి రక్త పరీక్షలు చేసి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజా లక్ష్మి, కార్యదర్శి జగదీష్, సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు, సిబ్బంది సత్యనారాయణ, చెల్లమ్మ పాల్గొన్నారు.

కేజీబీవీలో..


పరీక్షలు చేస్తున్న వైద్యులు

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలోని కేజీబీవీలో స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యాన గురువారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకం తనుజా మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు.